# ఫిట్స్ (మూర్ఛ) వ్యాధికి ప్రధమ చికిత్స

## పరిస్థితిని అదుపులో పెట్టండి

- ❖ మీరు నిబ్బరంగా వుండి, రోగి చుట్టూ జనం గుంపులుగా చేరకుండా చూడాలి.
- ❖ రోగి ప్రమాద పరిస్థితులలో అంటే రోడ్డు మీద లేకపోతే మెట్లు మీద వుంటే తప్ప వారిని ఎక్కడికి కదిలించకండి.



- ❖ రోగి బట్టల్ని వొదులు చేయండి. మరి ముఖ్యంగా మెడవద్ద.

## రోగి పరిస్థితి

- ❖ రోగిని చక్కగా పడుకోబెట్టి శ్వాస పీల్చేలా చేయండి. ఏదైనా నోటి నుండి ఫ్లూయిడ్ వస్తుంటే రానివ్వండి.
- ❖ తలకు దెబ్బతగలకుండా జాగ్రత వహించుటకై తలక్రింద తలగడ లేదా మడత పెట్టిన జాకెట్ లేదా ఏదైనా మెత్తటి దుస్తులైనా పెట్టండి.
- ❖ ఎంత సాధ్యమైతే అంతగా రోగి సౌకర్యవంతంగా అనుభూతి చెందేలా, గాయాలు తగలకుండా అరికట్టండి.



## దెబ్బలు, గాయాలు తగలకుండా అరికట్టండి

- ❖ రోగి మెట్లమీద లేదా రోడ్డు మీదా లేదా ప్రమాదకర పరిస్థితులలో వుంటే నెమ్మదిగా అచ్చటనుండి సురక్షిత స్థానానికి తరలించండి.
- ❖ రోగి దగ్గర్లో ఫర్నిచర్, గ్లాస్ మరియు ఇతర సామాన్లు ఏవీ లేకుండా చేయండి. వాటి వలన గాయాలు కలుగవచ్చు.



- ❖ రోగి తలక్రింద ఏదైనా మెత్తని దిండు లేదా కుషన్ లాంటిది పెట్టేంతవరకూ తన తలను మీ అరచేతులతో పట్టి వుంచండి.

## నోట్లో ఏమీ ఉండకూడదు

- ❖ కండరాలు బిగుసుకుపోయి కొంకర్లు పోయే (సీజర్స్ గల) వ్యక్తి నోట్లో ఏ విధమైన సామాను (లేదా ఆహారాన్ని గాని) పెట్టకండి.
- ❖ అలా ఏమైనా సామాను పెట్టినట్లయితే తనకు ఊపిరందక చివరకు మరణం సంభవించే అవకాశం కలదని దయచేసి గమనించాలి.
- ❖ అలాంటి రోగులు నాలుకను మ్రింగేస్తారన్న అపోహ కలదు. అది నిజం కాదు. కనుక తన నాలుకను పట్టుకోవడానికి మీ చేయు పెట్టకండి.



## బలవంతంగా పట్టుకోవడం వలన ప్రయోజనం లేదు

- ❖ ఫిట్స్ వచ్చినప్పుడు బలవంతంగా తనను పట్టుకోకండి.
- ❖ లేదా కదలికలను ఎప్పటికీ అడ్డుకోకండి.
- ❖ ఇలాంటి ఎటాక్ వచ్చిన వ్యక్తిని అరిచిగాని లేదా కుదిపిగాని లేపడానికి ప్రయత్నించకండి.



## ఫిట్స్ వచ్చిన పిదప

- ❖ రోగిని తన ఎడమ వైపునకు త్రిప్పి నోటినుంచి సొంగ కారుచున్నా లేదా వాంతి అవుచున్నా అలా పూర్తిగా వచ్చేంతవరకు వుంచండి.
- ❖ రోగి పూర్తిగా కోలుకుని స్పృహలోకి వచ్చేంత వరకూ నీరుగానీ, ఆహారం లేదా మందులు గానీ ఏవీ ఇవ్వకండి.
- ❖ రోగి అలా పూర్తిగా స్పృహలోకి వచ్చేంత వరకూ తనతో వుండాలి.

# మీరు/మీ ఇంట్లో ఎవరైనా మూర్ఛవ్యాధితో బాధపడుచున్నారా? మూర్ఛవ్యాధి - సలహాలు

**(ఇండియన్ ఎపిలెప్సి అసోసియేషన్, బెంగుళూరు వారి సలహాలు)**

**కల్పితం**

మూర్ఛరోగం గల స్త్రీలకు పిల్లలు పుట్టరని అందుకే వారు పెళ్ళి చేసుకోకూడదు.

**యథార్థం**

మూర్ఛరోగం గల ఎందరో స్త్రీలకు సురక్షితంగా పిల్లలు పుట్టడమైనది. ఆ పుట్టిన బిడ్డపై ఎలాంటి ప్రతికూల ప్రభావాలు చూపలేదు. పెళ్ళి చేసుకునే స్త్రీలకు మూర్ఛరోగం ఉన్నట్లయితే చాలా సున్నితంగా మరియు కోమలంగా ఉంటారు. అందుకే వీరిని తగు జాగ్రత్తగా చూసుకోవాలి. ఈ రోగం గల వారిని పెళ్ళి చేసుకోవడానికి ఎలాంటి ఇబ్బంది ఉండదు.

**కల్పితం**

మూర్ఛరోగం నుండి కోలుకోవటానికి రోగి చేతిలో తాళం పెట్టడమో లేక ఉల్లిపాయలు లేదా మురికి చెప్పుల వాసనను చూపించుట చేస్తారు

**యథార్థం**

వైద్య సంబంధంగా కాని వీటన్నింటిని చేయుటం వల్ల ఉపయోగం లేదు. మూర్ఛ సంభవించే సమయాన తీసుకోవలసిన ముందు జాగ్రత్తలను కుటుంబ సభ్యులు మరియు ఉపాధ్యాయులు తెలియజెప్పడం చేయాలి.

**కల్పితం**

పెళ్ళి చేసుకుంటే మూర్ఛరోగం పోతుందని

**యథార్థం**

ఈ అపార్థాన్ని ఉత్తర-తూర్పు థాయిలాండ్ మరియు దక్షిణ భారత్‌లోని కొన్ని గ్రామాలలో విస్తృతంగా ప్రచారం గలదు. ఇది యదార్థం కాదు. మూర్ఛరోగం గల వ్యక్తి పెళ్ళిచేసుకోవాలని అనిపిస్తే దీని గురించి కాబోయే జీవిత భాగస్వామికి తెలిపే అనుమతి పొందితే ఎంతో మంచిది.

**కల్పితం**

ఈ రోగులు దేవుని ఆధీనంలో ఉంటారు. కనుక వీరిని ఆరాధించటం చేస్తారు.

**యథార్థం**

ఈ రోగులు మూర్ఛ పట్టుకున్న సమయంలో అదుపు చేయలేని స్థితిలో ప్రవర్తిస్తుంటారు. కాని ఇది ఏదో ఒక అద్భుతమైన శక్తి మాత్రం కానే కాదు. వీరికి వైద్య చికిత్సను అందించాలి. మరియు వీరిని ఇతర మనుష్యులలాగే చూడాలి.

**కల్పితం**

మూర్ఛతో పడిపోయిన రోగులను కాకకూడదు.

**యథార్థం**

మూర్ఛ ఉన్న రోగులకు మీ సహకారంతో సరియైన చికిత్సను అందించండి. ఇటువంటి రోగులను తాకినప్పటికి ఈ మూర్ఛరోగం వ్యాపించదు.

**కల్పితం**

మూర్ఛరోగం ఉన్న వ్యక్తి కుటుంబంలో ఉంటే అపవాదశ్రీని, అందుకే ఈ నిజాన్ని దాచి ఉంచుతారు.

**యథార్థం**

దురదృష్టవశాత్తు, మూర్ఛరోగంతో ఉన్న వ్యక్తులు అపవాదాన్ని వారి కుటుంబాలు విస్తృతంగా ప్రచారం చేశాయనుకో అలాంటప్పడు ఈ అపవాదాన్ని పోగొట్టడానికి గల వాటిని బోధించండి.

**కల్పితం**

మూర్ఛరోగం పిచ్చివాడిలాగా కనిపిస్తుంది. కనుక మానసిక ఆశ్రయంలో చికిత్సను ఇచ్చుట.

**యథార్థం**

మూర్ఛరోగం అనేది మెదడుకు సంబంధించిన వ్యాధి. కనుక దీనిని వైద్యులు, న్యూరాలజిస్ట్ లేక సైక్రియాటిస్ట్‌చే చికిత్స చేయించాలి.

**కల్పితం**

మూర్ఛరోగం గల పిల్లలు మందబుద్ధులని ఏమి నేర్చుకోలేరని, కనుక వారిని స్కూలుకు పంపించరాదు.

**యథార్థం**

మూర్ఛరోగం గల పిల్లలు చాలా తెలివైనవారు. మూర్ఛరోగం గల ఎందరో చరిత్రలో ఎంతో సాధించారు. సామాన్యంగా ఇది మూర్ఛరోగంపై ఒక అపవాదు అందుకే తల్లిదండ్రులు మీ పిల్లలు లక్ష్యాన్ని సాధించుటకై వారిని స్కూలుకు పంపి నేర్చుకోనివ్వండి.


# మన్వి హాస్పిటల్స్

డోర్.నెం. 29-12-43, వెంకటరత్నం స్ట్రీట్, నక్కల రోడ్డు, సూర్యరావుపేట, విజయవాడ - 520 002.

సెల్ : +91 93911 76126, ల్యాండ్‌లైన్ : 0866-2438999